www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 4 ఆగస్టు 2023

5

కాకినాడ

కాకినాడలో బ్రో సినిమా యూనిట్ సందడి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

హలో బ్రో సినిమా ఎలా ఉంది అంటూ సినీనటులు సాయిధరమ్ తేజ్ అభిమానులతో ముచ్చటించారు. కాకినాడ జిల్లా కేంద్రమైన కాకినాడ నగరంలో బ్రో చిత్ర యూనిట్ గురువారం సందడి చేసింది. బ్రో సినిమా విజయోత్సవ యాత్రలో భాగంగా నగరంలోని ఆనంద్ థియేటర్ వచ్చింది. ఈ సందర్భంగా సినీ హీరో సాయి ధరమ్ తేజ్ మాట్లాడారు.

సందడి చేస్తున్న బ్రో సినిమా యూనిట్

అరకొరగా యూనిఫామ్ కుట్టు కూలీ

- ప్రభుత్వం ఇచ్చేది రూ.40 నుంచి రూ.80
- ఖర్చు రూ.500 పైనే
- తల్లిదండ్రులపై అదనపు భారం

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

యు.కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన సిద్ది సత్యనారాయణ ఇద్దరు పిల్లలు ప్రభుత్వ హైస్కూల్లో 8, 10 తరగతులు చదువుతున్నారు. ఒక్కొక్కరికీ మూడు జతల చొప్పున యూనిఫామ్ అందించగా కుట్టు కూలీ ఒక్కో జతకు రూ.80 మాత్రమే బ్యాంకు ఖాతాలో వేస్తామని హెడ్మాస్టారు చెప్పినట్లు తెలిపాని ప్రభుత్వం మొత్తంగా రూ.480 ఇస్తుండగా కుట్టేందుకు టైలర్ ఒక్కో జతకు రూ.500 అడుగుతున్నారు. ఇలా ఇద్దరికీ రూ.3 వేలు ఖర్చు అవుతుండగా రూ.2,520 అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

కాకినాడ జిల్లాలో 1,283 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 76,920 మంది బాలురు, 82,877 మంది బాలికలు మొత్తంగా 1 నుంచి 10వ తరగతి వరకు 1,59,797 మంది చదువుతున్నారు. జగనన్న విద్యా కానుకలో భాగంగా కిట్లో నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, బెల్ట్, ఒక జత షూ, రెండు జతల సాక్స్, డిక్షనరీ, మూడు జతల యూనిఫామ్, బ్యాగు ఇస్తున్నారు. కుట్టించుకునేందుకు కుట్టికూలీ తల్లిదండ్రులు బ్యాంకుల ఖాతాల్లో వేస్తారు. 1 నుంచి 8వ తరగతి వరకు చదివే విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ఒక్కొక్క విద్యార్థికి రూ.120, తొమ్మిది, పది తరగతులు చదివే విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లో రూ.240ల చొప్పున జమ చేస్తారు.

యూనిఫామ్ కుడుతున్న టైలర్

తప్పని అదనపు భారం

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గతంలో ప్రభుత్వమే యూనిఫామ్ కుట్టించి ఇచ్చేది. అయితే కొలతలు సరిపోకపోవడం, కుట్టులో క్వాలిటీ తగ్గడం వంటి కారణాల వల్ల ఇబ్బందులు తలెత్తేవి. దీంతో విద్యాశాఖ తల్లిదండ్రులే కొలతలకు సరిపడా కుట్టించుకునే విధంగా మార్పులు చేసింది. దీంతో గత కొన్నేళ్లుగా తల్లిదండ్రులే సొంతంగా టైలర్ వద్దకు తీసుకెళ్లి కుట్టించుకుంటున్నారు. అయితే ప్రభుత్వం ఇస్తున్న కుట్టుకూలీ ఏ మాత్రం సరిపోవడం లేదు. ఒక్కో జతకు టైలర్లు రూ.400 నుంచి రూ.500 కుట్టుకూలీ తీసుకుంటున్నారు. దీంతో అందరిపైనా భారం తప్పడం లేదు. కూలీ, నాలీ చేసుకుని ప్రభుత్వ పాఠశాలలకు పంపుతున్న తమపై ఈ కుట్టుకూలీ అదనపు భారంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కుట్టు కూలీ పెంచాలి

ఒక చిన్న షాపులో రూ.10 వేలు వేతనానికి పని చేస్తున్నాను. మా ఇద్దరు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తుండగా జగనన్న విద్యా కానుకలో అన్ని వస్తువులు ఇస్తున్నారు. అయితే కుట్టుకూలీ మాత్రం నామమాత్రంగానే ఉండడంతో అదనపు భారం పడుతుంది. ప్రభుత్వం స్పందించి యుమిఫామ్ కుట్టుకూలీ పెంచాలి.

- ఉద్దండ సత్తిబాబు, వాకతిప్ప, యు.కొత్తపల్లి మండలం

పెరిగిన ధరలతో సతమతం

ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయి. గ్యాస్ రేటు మంట పుట్టిస్తోంది. దానికి తోడు ఇటీవల కూరగాయల ధరలు విపరీతంగా పెరిగాయి. కుటుంబ పోషణ కష్టంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో పిల్లల యూనిఫామ్ కోసం అదనంగా ఖర్చు చేయాల్సి వస్తుండడంతో అప్పు చేయడం తప్పలేదు.

- గాడి కన్నబాబు, రౌతులపూడి

కార్మికుల సమస్యల పరిష్కారంలో వైసిపి విఫలం

ప్రజాశక్తి-కాకినాడ

వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క కార్మిక సమస్యా పరిష్కారం చేయలేదని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగారావు విమర్శించారు. కచేరిపేట, లక్ష్మీదాస్ భవన్‌లో గురువారం నిర్వహించిన సిఐటియు జిల్లా వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడారు. 64 షెడ్యూల్ పరిశ్రమల్లో వేతన సవరణ జరిగి 15 ఏళ్లు గడుస్తోందన్నారు. తక్షణమే పరిశ్రమంలో పని చేసే కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు దాచుకున్న సొమ్మును సైతం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా తరలించిందన్నారు. వారికి అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలు నిలుపుదల చేసిందని, సంక్షేమ బోర్డు సాధన కోసం భవన నిర్మాణ కార్మికులు పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. యజమానులకు కోట్ల డాలర్లు లాభాలు కురిపిస్తున్న ఆక్వా రంగంలో పనిచేసే కార్మికులెవరికీ భద్రతా సౌకర్యాలు, కార్మిక చట్టాలు అమలు, సేఫ్టీ సౌకర్యాలు, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయడం లేదని, రోజుకొక పారిశ్రామిక ప్రమాదం కాకినాడలో జరుగుతుంటే జిల్లా కార్మికశాఖ, ఫ్యాక్టరీ ఇన్స్‌పెక్టర్, అధికార యంత్రాంగం మొద్దు నిద్రపోతోందని విమర్శించారు. సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషాబాబ్జి, ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, నగర అధ్యక్షులు పలివెల వీరబాబు, ఉపాధ్యక్షులు మేడిశెట్టి వెంకటరమణ, సిఐటియు వర్కింగ్ కమిటీ సభ్యులు ఎరుబండి చంద్రావతి, చంద్రమళ్ల పద్మ, నక్కెళ్ల శ్రీను, నర్ల ఈశ్వరి, దారపురెడ్డి క్రాంతి, కొప్పిశెట్టి సత్తిబాబు, రొంగల ఈశ్వరరావు, షేక్ పద్మ, ఆకుల సత్యన్నారాయణ, జీవ, నందేశ్వరరావు, కరణం విశ్వనాధం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నరసింగారావు

వందే భారత్‌తో సురక్షితం, సమయం ఆదా

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

తక్కువ సమయంలో సుదీర్ఘ దూరం, సురక్షితంగా ప్రయాణించే విధంగా వందే భారత్ రైలును ఏర్పాటు చేశారని ఎంపీ వంగా గీత పేర్కొన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు సామర్లకోటలో హాల్ట్ ఇచ్చిన నేపథ్యంలో గురువారం సామర్లకోటలో కాకినాడ ఎంపీ వంగా గీత, పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు వందే భారత్ రైలుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వందే భారత్ రైలు సామర్లకోట స్టేషన్ కి చేరుకోగానే ఎంపీ వంగాగీత తదితరులు కొబ్బరి కాయ కొట్టి, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ వంగాగీత మాట్లాడుతూ వందే భారత్ రైలుకు సామర్లకోట జంక్షన్లో స్టాప్ ఇవ్వడం చాలా సంతోషమన్నారు. ఈ రైలుకు మన రాష్ట్రంలో సామర్లకోట, రాజమహేంద్రవరం, తెలంగాణలో ఖమ్మం, వరంగల్ ప్రాంతాల్లో నాలుగు చోట్ల మాత్రమే స్టాప్ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట ఋన్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, రావుల మాధవరావు, మద్దాల శ్రీను, రైల్వే స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్, రెడ్‌క్రాస్ చైర్మన్ వైడీ రామారావు, తుమ్మల రామస్వామి, ఆవాల లక్ష్మీనారాయణ, బిజెపి నాయకులు, రైల్వే అధికారులు తదితరులు హాజరయ్యారు.

రైలుకు జెండా ఊపుతున్న ఎంపీ గీత, దొరబాబు

దుర్గంధంగా గుడ్డివాని తూము సెంటర్

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగి పంచాయతీ గుడ్డివాని తూము సెంటర్ రొయ్యల కంపెనీల నుంచి విడుదలయ్యే వ్యర్థాలతో దుర్గంధంగా మారింది. ఆ ప్రాంతంలో నడిచి వెళ్లాలంటే ముక్కు మూసుకుని వెళ్లాల్సిందే. గుడ్డువాని తూము సెంటర్ నుంచి పెట్రోల్ బంక్ వరకు ఉన్న మురికి కాలువ రొయ్యల వ్యర్థ జలాల వల్ల దుర్గంధంగా మారింది. ప్రతినిత్యం రొయ్యలు ఎగుమతి ద్వారా రూ.కోట్లు ఆర్జించే రొయ్యల కంపెనీలు వాటి నుంచి విడుదల అయ్యే వ్యర్థ జలాలు బయటకు పోవడానికి ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురికి కాలువ నీరు గతంలో పక్కనే ఉన్న ఆత్రేయపాయలోకి నేరుగా వెళ్ళేది. అయితే ఇటీవల కాలంలో ఈ మురికి కాలువలో రొయ్యల కంపెనీల పైపులైన్లు ఏర్పాటు చేయడంతోబాటు, రోడ్డు కింద ఉన్న కల్వర్టు మూసుకుపోవడం, ఆత్రేయ పాయను ఆనుకుని మురికి కాలువ కొంతవరకు ఆక్రమణకు గురయ్యింది. రొయ్యల కంపెనీలు వేసిన పైపులైన్ వల్ల కాలువను శుభ్రం చేయడానికి వీలు లేకుండా పోయింది. దీనిపై చర్యలు చేపట్టి ప్రజల ఇబ్బందులు తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.



దుర్గంధంగా మారిన గుడ్డివాని తూము సెంటర్ మురుగు కాలువ

దీక్షలు చేస్తున్న సుంకరపాలెం గ్రామస్తులు

భూ ఆక్రమణలు తొలగించాలని దీక్ష

ప్రజాశక్తి - తాళ్లరేవు

సుంకరపాలెం పంచాయతీ పరిధిలో సర్వే నంబర్ 125 లోని ప్రభుత్వ భూమిలో భూ ఆక్రమణలు తొలగించాలని ఆ గ్రామ ప్రజలు సుంకరపాలెంలో గురువారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గుత్తుల నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. సుంకరపాలెం గ్రామం సర్వే నెంబర్ 125 లో పెద్ద మురికి కాలువ దాటుతూ యానాం- ద్రాక్షారామం మెయిన్ రోడ్డుకు చేర్చి కుడివైపు ఉన్న మురికి కాలువను గతంలో ప్రభుత్వ అధికారులు రెండుసార్లు సర్వే నిర్వహించి సరిహద్దులు పాతి వెళ్లారన్నారు. ఆక్రమణదారులు వాటిని రాత్రి వేళలో తొలగించి దురాక్రమణ చేశారన్నారు. ఆక్రమణదారులకు అధికారులు నోటీసులు జారీ చేశారని తెలిపారు. అక్కడి నుండి వారిని ఖాళీ చేయించారన్నారు. ఇటీవల స్థానిక సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అతని బంధువులు జెసిబి సాయంతో ఎర్ర కంకర గ్రావెల్ మట్టిని కాలవలో వేసి పూడుస్తుండగా స్థానికులు అందరూ గ్రామ రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేశామన్నారు. సర్వే నెంబర్ 125లో ఉన్న ప్రభుత్వ నిషేధిత భూమి 93 సెంట్లు ఆక్రమించారని తెలిపారు. సర్వే నెంబర్ 125లో ఆక్రమణలు తొలగించి సరిహద్దులు నిర్ణయించి ఫెన్సింగ్ వేయాలని, గ్రామస్తులపై వ్యక్తిగత దూషణలు చేసిన సర్పంచ్‌పై కోరంగి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పితాని అర్జున్ రావు, పితాని పోతురాజు, మోపూరి రెడ్డి నాయుడు, వెంకటేశ్వరరావు, వడ్డి ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, మొసలి అప్పారావు, పిల్లి కొండయ్య, పితాని హేమలత, వనుం రాఘవమ్మ, శీలం సత్యవతి తదితరులు పాల్గొన్నారు. దీనిపై సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను ప్రభుత్వ భూమిని ఆక్రమించలేదని తన భార్య పేరున ఆ ప్రాంతంలో ఏడు సెంట్లు భూమి మాత్రమే తనదని స్థానిక సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు వివరణ ఇచ్చారు. రాజకీయ కక్షతో తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు.

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక బంగారమ్మ గుడి వీధి సెంటర్‌లో రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, డిఇ ఆదినారాయణరావు, ఆప్కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు విడదాసరి రాజా, గోకేడ అప్పారావు, కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ, పేరిశెట్టి మత్యుంజయరావు, వైసిపి నాయకులు ముమ్మన వెంకట ప్రకాశం పాల్గొన్నారు.

పిడిపి 100 శంకుస్థాపన చేస్తున్న వైస్ చైర్మన్ సాయి ప్రసాద్

అవకాశమిస్తే ఎంఎల్ఎగా పోటీ

ప్రజాశక్తి- రౌతులపూడి

ఠా న ం న న్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అవకాశం ఇస్తే ప్రతిపాడు వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తానని మం డలంలోని పారుపాకకు చెందిన వాలంటీర్ గాడి మహేష్ అన్నారు. వాలంటీర్ కోటాలో, బిసి సామాజిక వర్గానికి చెందిన తనకు అవకాశం ఇవ్వాలని వైసిపి అధినేత వైఎస్.జగన్మోహన్ రెడ్డిని కోరుతున్నానని చెప్పారు. తన తండ్రి గాడి నూకరాజు పారూపక సర్పంచ్‌గా చేసిన సేవలను ఈ సందర్భంగా మహేష్ వివరించారు.

గాడి మహేష్

పుష్కర లిఫ్ట్ పథకాన్ని అందుబాటులోకి తేవాలి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

రాజపూడిలో పుష్కర ఎత్తిపోతల పథకాన్ని వెంటనే అందుబాటులోకి తేవాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ డిమాండ్ చేశారు. ప్రాజెక్టును గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పిలుపు మేరకు 14 రోజులపాటు రాష్ట్రంలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులనూ సందర్శిస్తున్నట్టు చెప్పారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా పుష్కర లిఫ్ట్‌ను సాంక్షన్ చేసి నిధులు కేటాయించారన్నారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన వచ్చేంతవరకు రాజపుడి లిఫ్టు తాళ్లూరు లిఫ్ట్ నిరంతరాయం పనిచేసేవన్నారు. నేడు మెయింటినెన్స్ లేక కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యం వహించడంతో తాళ్లూరులోని మూడు లిఫ్టులు పనికిరాకుండా పోయాయన్నారు. దానివల్ల రాజపూడి లిఫ్టుకు నీరు అందటం లేదన్నారు.

నేడు పలు గ్రామాల్లో విద్యుత్ కోత

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఫీడర్‌పై శుక్రవారం మరమ్మతు పనులు చేపట్టడం వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇఇ రత్నాలరావు తెలిపారు. అందువల్ల నేడు ఉదయం 6 గంటల నుండి నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సూరంపాలెం, యర్రంపాలెం, సూరంపాలెం రామేశ్వరంపేట అగ్రికల్చర్ బోర్లకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు.

మణిపూర్ మారణకాండపై నిరసన ర్యాలీలు

ప్రజాశక్తి-కాకినాడ

మణిపూర్ మారణకాండకు నిరసనగా కాకినాడ భానుగుడి సెంటర్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం కాగడాల ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు అఖిల భారత ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, దళిత ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, పెన్షనర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు తదితరులు మాట్లాడారు. మణిపూర్‌లో ఆదివాసీలు, మహిళలపై జరిగిన మారణకాండ, అత్యాచారాలు ప్రపంచం ముందు భారతదేశం తలవంచుకునేలా చేశాయన్నారు. మణిపూర్ ఘటనలకు కేంద్ర, మణిపూర్ రాష్ట్ర పాలకులైన బిజెపి నేతలే బాధ్యత వహించాలన్నారు. ఆ రాష్ట్రంలో జరిగిన దారుణాలను అరికట్టకుండా, ఇంటర్నెట్ బంద్ చేసారంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం అవుతుందన్నారు. ఘటన జరిగిన 78 రోజుల తర్వాత ప్రధాని స్పందన చూస్తుంటే అధికార పక్ష అండతోనే దాడులు జరిగాయనే అనుమానం కలుగుతోందన్నారు. విజ్ఞాన వేదిక నాయకులు యు. సత్యనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు, పలివెల వీరబాబు, మలకా వెంకట రమణ, చంద్రమళ్ల పద్మ, నర్ల ఈశ్వరి, మేడిశెట్టి వెంకట రమణ, పద్మ, కె.దుర్గాప్రసాద్, రామకష్ణ, ఈశ్వరరావు, బివివి. సత్యనారాయణ, దుంపల ప్రసాద్, శ్రీహరి, రాణి, పాలిక రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కరణం గారి జంక్షన్‌లో కొవ్వొత్తులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు, ఉపాధ్యక్షుడు పి.వరహాలు మాట్లాడారు. టిఎన్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.రాజ్‌కుమార్ రెడ్డి, ఎస్ఎఫ్ఎస్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వరహాలు, ఎస్ఎఫ్ఎస్ఐ నాయకులు రమేష్, సురేష్, రంజిత్, అంకిత, బుజ్జమ్మ, నగర నాయకులు వాసు, ఉమాశంకర్, అభిషేక్, కృప పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

కొండెవరంలో పాల వెల్లువ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

కొండేవరంలో జగనన్న పాలవెల్లువ కేంద్రాన్ని ఆర్‌డిఒ ఎన్‌వివి.సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాడి రైతులను ఆదుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి గ్రామంలో పాల సేకరణ కేంద్రాలు ప్రారంభించిందన్నారు. దళారులు, మధ్యవర్తులు కాకుండా నేరుగా ఈ కేంద్రం ద్వారా పాలు విక్రయించడం ద్వారా ఎక్కువ మద్దతు ధర పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అబ్రహాం లింకన్, తహశీల్దారు జిఎస్‌వి.ప్రసాద్ పాల్గొన్నారు.

పాల వెలువ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్‌డిఒ

నేడు తాళ్లరేవు మండల పరిషత్ సమావేశం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఎంపిపి రాయుడు సునీత అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపిడిఒ అనుపమ తెలిపారు. ఈ సమావేశానికి ఎంపిటిసి సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పోషకాహారంతో గర్భిణులు, బాలింతలకు ఆరోగ్యం

ప్రజాశక్తి - తాళ్లరేవు, పెద్దాపురం, జగ్గంపేట రూరల్

పోషకాహారం ద్వారానే గర్భిణీ, బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని ఎంపిపి రాయుడు సునీత అన్నారు. కోరంగి పంచాయతీ సీతారామపురం అంగన్‌వాడీ కేంద్రంలో వైయస్సార్ సంపూర్ణ పోషణ టేక్ హోమ్ రేషన్ పథకంలో భాగంగా గర్భిణులు, బాలింతలకు పోషకాహార కిట్లను ఆమె అందించారు. ఈ సందర్భంగా ఎంపిపి సునీత మాట్లాడారు. గతంలో కేవలం రూ.200 విలువ చేసే పోషకాహారం మాత్రమే అందించే వారని, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రూ.1100 విలువ చేసే పోషకాహారాన్ని స్వయంగా ఇంటికి తీసుకు వెళ్లే విధంగా అందజేస్తున్నామని తెలిపారు. పోషణలో భాగంగా ఎండు ఖర్జూరం, చిక్కి, గుడ్లు, పాలు, రాగులు వంటి ఎంతో విలువైన ఈ పోషకాలు తల్లులకు బలమైన ఆహారం అని తెలిపారు. సిడిపిఒ మాధవి మాట్లాడుతూ ప్రతి నెల ఒకటి, రెండు తేదీల్లో గర్భిణీలు, బాలింతలు తమ పేర్లు నమోదు చేసుకుంటేనే పోషకాహార కిట్టు మంజూరు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నళిని, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు, తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెద్దాపురం పాసీల వారి వీధిలోని కళ్యాణ మండపంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రవీణ అధ్యక్షతన జరిగిన సంపూర్ణ పోషణ్ సభలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పాల్గొన్నారు. గర్భిణులు, బాలింతలకు ఆయన పోషక విలువలతో కూడిన ఆహారపు కిట్లను పంపిణీ చేశారు. సిడిపిఒ జి.ఉష, ఎసిడిపిఒ ఎ.జ్యోతి, ఆవాల రాజేశ్వరి, మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్మన్ కనకాల మహాలక్ష్మి, జెడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, సామర్లకోట ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు వెంకటలక్ష్మి, నిర్మల, మంగ, చంద్రకళ, సత్తార్ బిబి.ఉమ, రమణమ్మ, మున్సిపల్ కౌన్సిలర్లు, అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

జగ్గంపేట రూరల్‌లోని రాజపూడిలో సర్పంచ్ బూసాల విష్ణు మూర్తి ఆధ్వర్యాన గర్భిణి, బాలింతలకు ఇంటింటికీ రేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ అమ్మాజీ మాట్లాడారు. సెక్రటరీ నరసింహమూర్తి, ఎంపిటిసిలు నంగన నాని, దేవర రాజు, నక్కా సూరిబాబు, ఎంఎస్‌కెలు లోవ, భాగ్యలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు సుబ్బలక్ష్మి, శ్రీలక్ష్మి, కృష్ణవేణి, శాంత లక్ష్మి , హెల్త్ సిబ్బంది భవాని పాల్గొన్నారు.

తాళ్లరేవులో కిట్లు అందిస్తున్న ఎంపిపి రాయుడు సునీత

కార్టూ'నిజం'





కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, గ్రామస్తులు

అవయవ దానంపై అవగాహన

ప్రజాశక్తి -కరప

గ్రామ పంచాయతీల్లో అజాదీకా అమత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా అవయవదానంపై అవగాహన కల్పించినట్టు ఎంపిడి కె.అప్పారావు తెలిపారు. గురువారం వివిధ గ్రామ పంచాయతీల్లో ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పంచాయతీల్లో ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించినట్టు చెప్పారు. మానవ శరీరంలో ఉండే అవయవాలు వథాగా పోకుండా అవయవాలు కోల్పోయిన వారికి అవయవ దానం చేసే విధంగా ప్రజలు సహకరించాలన్నారు. కూరాడ, నడకుదురు, కరప, గ్రామాల సర్పంచులు వాసంశెట్టి వెంకట రమణ, దేగల లలిత కుమారి, సాదే ఆశాజ్యోతి కుమార్, ఎంపిటిసి గోవిందు, పంచాయతీ కార్యదర్శులు నాగేంద్ర కుమార్, రవికుమార్, బ్రహ్మనందం, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

గంజాయిని స్వాధీనం చేసుకున్న అధికారులు

80 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని కృష్ణునిపాలెం గ్రామపంచాయతీ పరిధి రామన్నపాలెం గ్రామ శివారున పోలీసులు సుమారు 80 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. గురువారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా రంపచోడవరం నుంచి గోకవరం వైపు ఆటో వేగంగా వస్తుండగా పోలీసులు ఆటోను ఆపే ప్రయత్నం చేశారు. ఆటో డ్రైవర్ ఆపకుండా వేగంగా వెళ్లిపోవడంతో అనుమానం వచ్చిన సిబ్బంది ఆటోను వెంబడించి రామన్నపాలెం గ్రామ శివారులో అడ్డుకున్నారు. ఆటో డ్రైవర్ ఆటో నిలిపి వేరే వ్యక్తి బండిపై ఎక్కి పరారయ్యాడు. ఆటోను సిబ్బంది తనిఖీ చేయగా సుమారు 4 బస్తాల్లో 80 కేజీలు గంజాయి ఉన్నట్లు గుర్తించారు ఆటోను ఆటోలో ఉన్న 80 కేజీల గంజాయిని గోకవరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మోసం చేసిన వ్యక్తి పై కేసు

ప్రజాశక్తి-కొత్తపేట

మోసం చేసిన సంఘటనలో ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కొత్తపేట ఎస్ఐ వి.మణికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వాడపాలెం గ్రామానికి చెందిన సాధనాల శివాజీ అతని సోదరుడైన విజయ్ కొత్తగా బిల్డింగులు నిర్మించుకుంటున్నారు. దీనిలో భాగంగా రెండు బిల్డింగులకు సీలింగ్, పెయింట్ వర్క్ నిమిత్తం స్థానిక బ్యాంక్ కాలనీకి చెందిన యర్రంశెట్టి గణేష్‌తో రూ.మూడు లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. కొన్ని రోజుల తర్వాత పని చేయడానికి రాకపోవడంతో బిల్డింగ్ యజమాని శివాజీ వెళ్లి నిలదీశారు. గణేష్ దుర్భాషలాడి బెదిరించాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

స్వాధీనం చేసుకున్న ప్యాకెట్లతో అధికారులు

పొగాకు ఉత్పత్తుల స్వాధీనం

ప్రజాశక్తి అమలాపురం రూరల్

రీజనల్ విజిలెన్స్ ఎస్.పి. కె.కుమార్ ఆధ్వర్యంలో ఈదరపల్లిలోని భూషణం కాలనీలో శ్రీనివాస జనరల్ స్టోర్‌కు చెందిన రెండుచోట్ల అధికారులు గురువారం దాడులు చేశారు. నిషేధిత సిగరెట్ ప్యాకెట్లను గుర్తించారు. రూ.4.41 లక్షల విలువైన మొత్తం 6,680 ప్యాకెట్లను స్వాదినపర్చుకుని, షాపు యజమాని బోనం శ్రీనివాస్, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు కోసం అమలాపురం టౌన్ పోలీసు స్టేషన్‌కు అప్పగించారు. ఈ తనిఖీల్లో డిఎస్‌పి ముత్యాలు నాయుడు, కార్యాలయ ఇన్‌స్పెక్టర్ సత్యకిషోర్, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, కానిస్టేబుల్స్ కిషోర్ లోవరాజు పాల్గొన్నారు.

నగదు చోరీ కేసులో నిందితునికి జైలు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

సామర్లకోట ఎస్‌బిఐ బయట పార్కు చేసిన స్కూటర్లో నగదు మాయం చేసిన కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడు లాజరుకు నాలుగు నెలలు జైలు శిక్ష విధిస్తూ బుధవారం కోర్టు మేజిస్ట్రేట్ తీర్పు చెప్పారని సిఐ కె.దుర్గాప్రసాద్ తెలిపారు. 2017లో బ్యాంకు వద్ద బైకులో రూ.1,40,000 నగదు అపహరించినట్టు బాధితుడు సామర్లకోట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ లక్ష్మీకాంతం కేసు నమోదు చేశారు. నిందితుని అరెస్ట్ చేశారు. ఈ కేసులో ఎం.లాజరుకు నాలుగు నెలల జైలు శిక్ష విధిస్తూ గురువారం కాకినాడ స్పెషల్ మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్ ఉషా లక్ష్మికుమారి తీర్పు చెప్పారు.

పరీక్షలకు స్కూళ్లలో కాగితాలు లేవు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం పట్టణ పరిధిలోని మున్సిపల్ హైస్కూల్స్‌లో జరిగే పరీక్షలకు విద్యార్థులే తెల్లకాయితలు కొనుక్కుని తెచ్చుకోవాలని ఉపాధ్యాయులు చెప్పటం అన్యాయమని జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ అభివద్ధి కమిటీ చైర్మన్ అల్లు ప్రసాద్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నాయని, పాఠశాలల్లో పరీక్షలు రాసేందుకు తెల్ల కాగితాలు ఇవ్వకపోవడంతో విద్యార్థులు తెల్ల కాగితాలు కొనుక్కోవడానికి తల్లిదండ్రులను డబ్బులు అడుగుతున్నారన్నారు. ఈ విషయం మండల విద్యాశాఖాధికారి దృష్టికి తీసుకువెళ్లగా కాగితాలు సరఫరా చేయటం లేదని చెప్పారన్నారు. నాడు - నేడు పథకం ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని, అమ్మ ఒడి ద్వారా వేలాది రూపాయలు అందజేస్తున్నామని ప్రకటించే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు పరీక్షలు రాసేందుకు కాగితాలు సరఫరా చెయ్యకపోవటం అన్యాయం అన్నారు.

సాయం అందించిన సంక్షేమ సంఘం సభ్యులు

మెకానిక్ కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-అన్నవరం

నిరుపేద కుటుంబానికి చెందిన బైక్ మెకానికల్ కొత్తల నానాజీ అకాల మరణంతో వారి కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందించాలని సత్య దుర్గ బైక్ మెకానికల్ సంక్షేమ సంఘం నిర్ణయించింది. ఇందులో భాగంగా శంకర్ కుటుంబ సభ్యులకు గురువారం సంఘం అధ్యక్షులు చిట్టిబాబు రూ.26 వేల సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కన్నారావు దుర్గారావు, టివిఎస్ శ్రీను పాల్గొన్నారు.

యానాం వార్తలు

ప్రైమరీ హెడ్ మాస్టర్లు బదిలీలు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరివ్యాప్తంగా ప్రైమరీ స్కూల్స్‌లో పని చేస్తున్న హెచ్ఎంలను ఆయా నియోజకవర్గాల్లో బదిలీ చేస్తూ గురువారం ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరెక్టర్ వెర్ఫీనా జయరాజ్ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు యానాంలో ఆరుగురు ప్రధానోపాధ్యాయులు వివిధ పాఠశాలల్లో బదిలీ అయ్యారు.

అగ్నిమాపక శాఖలో పోస్టుల భర్తీ

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరివ్యాప్తంగా అగ్నిమాపక శాఖలో ఫైర్మెన్, స్టేషన్ ఆఫీసర్ పోస్టులకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అగ్నిమాపకశాఖ కార్యదర్శి హిరాన్ గురువారం ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు recruitment.py.gov.In ire.Py.gov.in వెబ్‌సైట్ చూడాలన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులను ఈ నెల 4 నుంచి 31 వ తేదీవరకు స్వీకరిస్తారన్నారు.

అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

పిఎం కిసాన్ ఎఫ్‌పిఒపై అవగాహన

ప్రజాశక్తి - యానాం

రైతులను ఆత్మనిర్భర్ (స్వావలంబన)గా మార్చడంతోపాటు ఆర్థిక సంక్షోభం నుంచి వారికి ఉపశమనం కలిగించడమే పిఎం కిసాన్ ఎఫ్‌పిఒ పథకం లక్ష్యమని ఎన్‌జిఒ ప్రమోటర్ బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక మార్కెట్ కమిటీ యార్డ్‌లో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పథకం ప్రయోజనాన్ని పొందడానికి, రైతులు కలిసి ఒక సంస్థ లేదా కంపెనీని ఏర్పాటు చేసుకోవాలని అందులో కనీసం 15 మంది రైతులు ఉండాలన్నారు. ఎఫ్‌పిఒ అనేది రైతుల కోసం పనిచేసే ఉత్పత్తిదారుల ఒక రకమైన సమగ్ర సంస్థ అని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈలప్రోలు విష్ణువర్ధన్ రావు, మాజేటి సత్య భాస్కర్, కోన కొండబాబు, మల్లాడి శ్రీనివాస్, మెల్లం చిన్న, నాగేశ్వరరావు, భాస్కరరావు పాల్గొన్నారు.

ఇఇ వీర సెల్వంతో మాట్లాడుతున్న రైతులు

కాలువకు అడ్డుకట్ట తొలగించాలని వినతి

ప్రజాశక్తి - యానాం

ఇటీవల వరదల కారణంగా కనకాలపేట బైపాస్ కాలువ వద్ద అడ్డుకట్ట వేశారు. ఈ నేపథ్యంలో దాన్ని తొలగించాలని కనకాలపేట రైతులు, పెద్దలు ఆర్ఎఒ మునిస్వామి, ప్రజా పనుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీర సెల్వంను కలిసి గురువారం వినతిపత్రం అందించారు. ఫెర్రీ రోడ్డు తదితర ప్రాంతాలకు వరద నీరు చేరకుండా అడ్డుకట్ట వేశారని వరద తగ్గినా అడ్డుకట్ట తొలగించకపోవడంతో లంక భూముల్లో ఉన్న కొబ్బరి చెట్లు, పంట పొలాలు పాడైపోతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పలువురికి దొరబాబు పరామర్శ

ప్రజాశక్తి - పెద్దాపురం

వడ్లమూరులో ఇటీవల మరణించిన వైసిపి నాయకులు గోవిందరాజు కుటుంబ సభ్యులను గురువారం రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పరామర్శించారు. పులిమేరు గృహ సారధుల కన్వీనర్ సుందర రెడ్డి రాజు తండ్రి కాసులు ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కంటే వీరరాఘవ, వైస్ ఎంపిపి మిర్యాల రాజా, రాజబాబు, లక్ష్మీనారాయణ, బోనాసు గుర్రాజు, మలకల వరహాలు, తుమ్మల అచ్యుతరామయ్య, రాజబాబు, ఇరుసుమల్ల సాయి, శేఖర్, చంటయ్య తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి సిపిఐ బస్సు యాత్ర

ప్రజాశక్తి-కాకినాడ

కేంద్ర, రాష్ట్రంలో ప్రభుత్వాల విధానాలకు నిరసనగా సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 17 నుండి 27 వరకు బస్సు యాత్ర చేపట్టినట్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్ తెలిపారు. గురువారం స్థానిక గాంధీభవన్‌లో సిపిఐ రెండు రోజుల శాఖ కార్యదర్శుల వర్క్ షాప్‌ను ఆయన ప్రారంభించారు. తొలుత పార్టీ పతాకాన్ని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు ఆవిష్కరించారు. ఈ ప్రారంభ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ అధ్యక్షుత వహించారు. జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి సత్యనారాయణ, పిఎస్.నారాయణ, టి.అన్నవరం, కె.ఆదినారాయణమూర్తి, చింతపల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

అన్నదానం ట్రస్ట్‌కు రూ.కోటిన్నర మిగులు

ప్రజాశక్తి అన్నవరం

అన్నవరం దేవస్థానంలో నిత్యాన్నదాన పథకంలో దుబారా నియంత్రణ చర్యలతో ఏటా సుమారు రూ.కోటిన్నర ఆదాయం మిగులుతోందని ఇఒ ఎస్.ఆజాద్ విలేకరులకు వివరించారు. ఇటీవల కొండపై వస్తున్న యాత్రికులకే అన్నదానం చేయాలని, బయటి వారైన ఉద్యోగులు, సిబ్బంది ప్రైవేట్ కాంట్రాక్టర్స్, సెక్యూరిటీ, ప్రైవేట్ శానిటేషన్ సిబ్బందికి పెట్టొద్దని ఇటీవల ఆదేశాలు జారీ చేసిన విషయంపై వచ్చిన విమర్శలపై ఆయన వివరణ ఇచ్చారు. అన్నదాన విభాగానికి రూ.మూడున్నర కోట్ల ఆదాయం వస్తే అధికారుల తప్పిదాల వల్ల రూ.నాలుగున్నర కోట్లు ఖర్చు అవుతోందన్నారు.

సామర్లకోటకు త్వరలో సిఎం జగన్

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

ఏర్పాట్లను పరిశీలిస్తున్న దొరబాబు, జెసి ఇలక్కియ

సామర్లకోటలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు లేఅవుట్లలో త్వరలో జరిగే సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి పర్యటన ఖరారైనట్లు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ దవులూరి దొరబాబు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన సన్నద్ధత కార్యకలాపాల్లో భాగంగా గురువారం జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి దొరబాబు లబ్ధిదారులకు కేటాయించిన లేవుట్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. లేఅవుట్‌లో పూర్తయిన ఇళ్లు, నిర్మాణంలో ఉన్న ఇళ్లు, రహదారులు, డ్రెయిన్లు, విద్యుత్, తాగునీరు తదితర అంశాలపై గృహ నిర్మాణం, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో చర్చించారు. సమావేశం అనంతరం లేఅవుట్ సమీపంలోని కళాశాలలోని హెలిప్యాడ్‌తో పాటు వివిధ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా దవులూరి దొరబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద బడుగు బలహీన వర్గాల ప్రజలకు 31 లక్షలకు పైగా ఇళ్ల స్థలాల పట్టాలు అందించినట్టు చెప్పారు. 17 వేల జగనన్న కాలనీల్లో 20 లక్షల 80 వేల ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. దాదాపు ఆరు లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యి గృహ ప్రవేశాలు చేస్తున్నారని వివరించారు. కులం, మతం, రాజకీయం తదితరాల ప్రమేయం లేకుండా నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాల పట్టాలు, ఇళ్ల మంజూరు చేసినట్టు దవులూరి దొరబాబు వెల్లడించారు. ఈ సమావేశంలో కాకినాడ ఆర్‌డిఒ ఎన్‌వివి.సత్యనారాయణ, హౌసింగ్ పీడీ బి.సుధాకర్ పట్నాయక్, మెప్మా పీడీ బి.ప్రియంవద, కాకికాడ డీఎల్‌డీవో పి.నారాయణ మూర్తి, మున్సిపల్ కమిషనర్ జే రామారావు, తహసిల్దార్ ఎస్ లక్ష్మి నరస కుమారి, హౌసింగ్ డి ఈ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఉబా జాన్ మోజేస్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, గృహ నిర్మాణం, మున్సిపల్, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జిల్లాలో ఖరీఫ్-23 సాగు ప్రణాళిక, కొనుగోలు ప్రక్రియ నేపథ్యంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ స్పష్టం చేశారు. గురువారం ఉదయం పౌర సరఫరాల విసి, ఎండి జీ. వీర్య పాండ్యన్, కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ లు ఖరీఫ్ 2023 లో విత్తనాలు మరియు పంటకోత ప్రతిపాదనలపై జాయింట్ కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక జేసీ ఛాంబర్ నుంచి జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ ఇతర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేసీ ఎన్. తేజ్ భరత్ ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో విత్తనం నాటిన దశ నుంచి సి ఎం ఆర్ ద్వారా ధాన్యం సేకరణ చేసే విధానం లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నిర్దేశించిన మార్గదర్శకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ క్రమంలో గత మూడు సీజన్ లలో పంట దిగుబడి ఆధారంగా ఈ సీజన్‌లో ధాన్యం సేకరణకు లక్ష్యాలను నిర్దేశించాలని సూచించారు. లక్ష్యాలను సాధించడానికి మిల్లర్ల తో సమన్వయం సాధించడం జరిగిందని అన్నారు. ముందస్తుగానే ఆయా మిల్లర్ల మిల్లింగ్ సామర్థ్యం అనుగుణంగా సేకరణ లక్ష్యాలను నిర్దేశించడం, వారు ద్వారా సరఫరా చేసే గన్ని బ్యాగుల వివరాలకు అనుగుణంగా ఆన్లైన్ ప్రక్రియ ప్రవేశ పెట్టడం ద్వారా మరింత ఆహ్వానించతగిన ప్రతిపాదన అని అభినందించారు.

యాజమాన్య పద్ధతులను అనుసరించాలి

ప్రజాశక్తి కాజులూరు

రైతులు ఎరువులు యాజమాన్య పద్ధతులు అనుసరించడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ తెలిపారు. గురువారం పల్లిపాలెం భరోసా కేంద్రం వద్ద రైతులు కౌలు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి అశోక్ మాట్లాడుతూ ప్రతి రైతు ఎరువుల యాజమాన్య పద్ధతులు నీటి యాజమాన్య పద్ధతులు పాటించినట్లయితే ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు అధిక దిగుబడులు సాధించవచ్చుని అన్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని మండల వ్యవసాయ సలహా మండలి ఆధ్వర్యంలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయకులు ప్రకాష్, దుర్గాప్రసాద్, సర్పంచ్ భాస్కరరావు, ఎంపిటిసి మేడిశెట్టి శ్రీనివాస్ పలువురు రైతులు కౌలు రైతులు పాల్గొన్నారు.

ఉద్యోగుల కౌన్సిల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఈ నెల 21 22 తేదీల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో నిర్వహించ తలపెట్టిన 21వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాన్ని అధిక సంఖ్యలో ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.రామ్మోహనరావు, వెంకటకృష్ణ పేర్కొన్నారు. గురువారం కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ఉద్యోగస్తుల న్యాయమైన డిమాండ్లను సభా వేదిక ద్వారా సిఎం జగన్మోహన్ రెడ్డిని కోరతామన్నారు. రాబోయే కాలంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకోఆవలనే దానిపై పలు నిర్ణయాలు తీసుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి శ్రీనివాస్, సహాయ అధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వరరావు, పాలపర్తి మూర్తి బాబు, కెవిఎన్‌వి.ప్రసాద్, సరళ చంద్రరావు, వై.పద్మ మీనాక్షి, అజీజ్, సత్తిరాజు, చౌదరి, వెంకటరత్నం పాల్గొన్నారు.


నెహ్రూకు స్వాగతం పలుకుతున్న మహిళలు

మహాశక్తితో మహిళల ఆర్థిక ప్రగతి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మల్లిశాలలో భవిష్యత్తుకి గ్యారంటీ మహాశక్తి ప్రచార రథయాత్రను గురువారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. అనంతరం మహిళలతో కలిసి గ్రామంలో ప్రతి ఇంటికీ మహాశక్తి కరపత్రాలను పంపిణీ చేశారు. మహాశక్తి పథకల ద్వారా మహిళలకు లబ్ధి చేకూరి ఆర్థిక ప్రగతి సాధిస్తారన్నారు. ప్రతి మహిళా తన కుటుంబంతో ఆనందంగా ఉండాలనే ఆలోచనతోనే డ్వాక్రాతో చంద్రబాబు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిశాల సర్పంచ్ సర్వసిద్ధి నూకరత్నం, మాజీ సర్పంచ్ పైడిపాల చంద్రావతి, మల్లిశాల టిడిపి అధ్యక్షురాలు సియాధుల సత్యవతి, కోట సత్యవతి, నకిరెడ్డి సూర్యవతి, గుమ్మల్ల అనంతలక్ష్మి, యల్లాటి అమ్మాజీ, పోలినాటి ధర్మానందకుమారి, గెద్దాడ సత్యవేణి, గుండుపల్లి సుజాత, గొల్లవిల్లి శ్రీదేవి రాపాక లక్ష్మి, చెక్కా మరియా, తిప్పన సత్యవతి పాల్గొన్నారు.

మహారాజశ్రీ 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు : కాకినాడ
O.S. No. 574/2021

Between:
మామిడిశెట్టి సత్యభూషణం ...వాది
మరియు
1) **శ్రీమతి పాలిక రాఘవ,**
W/o. (లేటు) పాలిక వెంకటరమణ,
డో.నెం. 69-6-26, నందిబొమ్మ దగ్గర,
పాతగైగోలుపాడు, కాకినాడ,
తూర్పుగోదావరి జిల్లా.
2) **పాలిక లక్ష్మయ్య,**
S/o. (లేటు) పాలిక వెంకటరమణ,
డో.నెం. 69-6-26, నందిబొమ్మ దగ్గర,
పాతగైగోలుపాడు, కాకినాడ,
తూర్పుగోదావరి జిల్లా. ...ప్రతివాదులు

ఈ పై నెంబరు గల దావాలో ప్రతివాదులకు కోర్టు ద్వారా పంపిన సమన్లు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టువారి ఆదేశానుసారము ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా ఈ పై నెంబరు గల దావా కోర్టువారు **ది. 17-08-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** ప్రతివాదులు హాజరు అగుటకొరకు వాయిదా వేసినారు. కావున తెలియజేయటమైనది. సదరు ప్రతివాదులు అయిన మీరు ప్రత్యక్షముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

|| By Court Order ||
పి. గోపాలకృష్ణ, అడ్వకేట్
కాకినాడ.

పనులను ప్రారంభిస్తున్న దొరబాబు

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

గ్రామాల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పేర్కొన్నారు. గురువారం వెంకటకృష్ణరాయపురంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం, శంఖుస్థాపన పనుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి వైసిసితోనే సాధ్యం అన్నారు. తొలుత మండల పరిషత్ నిధులు రూ.3.50 లక్షల వ్యయంతో నిర్మించిన వికెరాయపురం కొత్తూరు కాలనీ వద్ద పాంచాల రేవును రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం జెడ్‌పి నిధులు రూ.8 లక్షలతో వికె.రాయపురం, సత్యవరంపేట, కొత్తూరు, మెయిన్ విలేజ్‌లో పలు డ్రెయిన్‌ల నిర్మాణం పనులకు దొరబాబు కొబ్బరికాయలు కొట్టి శంఖుస్థాపనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, సామర్లకోట వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్, మాజీ ఎంపిపి మేడిశెట్టి వీరభద్రం, గ్రామ సర్పంచి మోర్త పూర్ణిమ, ఉప సర్పంచి గొల్లపల్లి సర్వేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు ఊటా శ్రీనువాసు, తలారి దొరబాబు, ఎంపిడిఒ డి.శ్రీలలిత పాల్గొన్నారు.

ప్రకటన

రాజమండ్రి డో.నెం. 45-20-3 పట్టణ కాపురస్తులు **దోనిపూడి సావిత్రి గారు (లేటు) వారి సంతానం** అయిన క్రింద తెలిపిన అందరము కలిసి ఇచ్చిన ప్రకటన.

మా తల్లిగారు అయిన **దోనిపూడి సావిత్రి గారికి (1) దోనిపూడి నాగేశ్వరరావు (లేటు), (2) ముద్దాన నాగమణి (లేటు), (3) దిగుమళ్ళ నాగరత్నం, (4) తమ్మిశెట్టి సత్యవతి, (5) చింతగింజల అమ్మాజి, (6) పెండ్యాల పద్మ (లేటు), (7) దోనిపూడి వెంకటరమణ, (8) దోనిపూడి రామకృష్ణ** అను సంతానం కలిగియున్నాము. మాలో ఒకటవ వారు మరియు రెండవవారు చాలాకాలం క్రితం కాలం చేసినారు. మాలో ఆరవ వారు 2021వ సంవత్సరంలో కాలం చేసినారు. మాలో ఆరవ వారికి (1) పెండ్యాల అంజన్‌కుమార్, పెండ్యాల పృధ్వీరాజ్ అను ఇద్దరు కుమారులు కలదు. మాలో 1వ వారు సంతానము మరియు 2వ వారి సంతానము మాకు అందుబాటులో లేరు.

మా తల్లిగారికి రాజమండ్రి తాడితోటలో డో.నెం. 45-20-3 అను బంగాళా పెంకుటిల్లు మొత్తం 49 చ॥గ॥ స్వార్జిత బాపతు ఆస్తిగా రాజమండ్రి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో **3214/1980, తేది. 23-6-1980** రిజిష్టరు దస్తావేజు ద్వారా దఖలు పడియున్నది. మా తల్లిగారు జీవితకాలం సంపూర్ణ హక్కులతో అనుభవించి, ది. 4-3-2017వ తేదీన మాలో నాలుగవ వారైన తమ్మిశెట్టి సత్యవతి గారికి పూర్తి హక్కులతో **రిజిష్టరు వీలునామా నెంబరు 79/2017, తేది. 4-3-2017** వ్రాయించి రిజిష్టరు చేయించినారు. మా తల్లిగారు ది. 18-11-2022వ తేదీన కాలం చేసినారు. మా తల్లిగారు మరణానంతరము మాలో నాలుగవ వారికి సదరు ఆస్తిపై సంపూర్ణ హక్కులు కలిగినవి. మా తల్లిగారు వ్రాయించి రిజిష్టరు చేయించిన **వీలునామా నెం. 79/2017, తేది. 4-3-2017వ** తేదీదే మొదటిది మరియు ఆఖరి వీలునామా. కావున సదరు వీలునామా ద్వారా తమ్మిశెట్టి సత్యవతి గారికి సంపూర్ణ హక్కులు కలిగియున్నవి. తమ్మిశెట్టి సత్యవతి గారు సదరు ఆస్తిని నక్కా వెంకటబాల, S/o. వీర్రాజు గారికి ది. జాంపేట కో-ఆపరేటివ్ బ్యాంకు, రాజమండ్రి వారి ద్వారా సదరాస్తిని క్రయ అగ్రిమెంటు వ్రాసియున్నారు. సదరు అగ్రిమెంటుపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు ఉన్న యెడల సదరు అభ్యంతరములను వ్రాతపూర్వకముగా ఈ రోజు నుండి ఏడు రోజులలో ది. జాంపేట కో-ఆపరేటివ్ బ్యాంకు వారికి తెలియజేయవలెను.

ఇట్లు: (లేటు) **దోనిపూడి సావిత్రి గారి కుటుంబ సభ్యులు**
డో.నెం. 45-20-3, తాడితోట, రాజమండ్రి

సెంట్రల్ రిజర్వేషన్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-అన్నవరం

అన్నవరం దేవస్థానానికి వచ్చే యాత్రికుల వసతి గదులను కేటాయించే సెంట్రల్ రిజర్వేషన్ నూతన కార్యాలయాన్ని ఇఒ ఎస్.ఆజాద్ ప్రారంభించారు. ప్రస్తుతం కొండపైనున్న రిజర్వేషన్ కార్యాలయాన్ని యాత్రికులకు మరింత అందుబాటులో ఉండే విధంగా కొండ దిగువన ఉన్న తొలి ఫూట్ రోడ్డు వద్ద ఏర్పాటు చేశారు. ఇంతకుముందు కొండపైన సెంట్రల్ రిజర్వేషన్ ఉన్న రద్దీ సమయాల్లో గదుల కోసం వెళ్లినా దొరకపోవడంతో మరల ప్రైవేట్ రూమ్ కోసం కొండ దిగువకు వెళ్లే పరిస్థితి నెలకొంది. కొండ దిగువన ఏర్పాటుచేసిన రిజర్వేషన్ కార్యాలయం వల్ల ఈ ఇబ్బందులు తొలగవచ్చు.

ఓటర్ల ధ్రువీకరణపై సమీక్ష

ప్రజాశక్తి -కరప

మండల అసిస్టెంట్ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి, తహశీల్దారు పి.శ్రీనివాసరావు ఓటర్ల ధ్రువీకరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గురువారం స్థానిక చంద్రన్న సమావేశం భవనంలో మండలానికి చెందిన బిఎల్ఒలందరితో ఇంటింటికి ఓటర్ల ధ్రువీకరణపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 66 పోలింగ్ కేంద్రాల్లో 62066 ఓటర్ల సంఖ్యగాను మొత్తం క్షుణ్ణంగా పరిశీలన జరుగుతున్నట్లు తెలిపారు. కొనసాగుతున్న ధ్రువీకరణ ప్రోగ్రామ్ కోసం సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిటి అనిల్, ఆర్ఐ మాచరావు వీఆర్వోలు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, వేములపల్లి గ్రామ కాపురస్థులు **తోట వీరభద్రరావు గారి కుమారుడు లోవరాజు** (33) నాకిచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునదేమనగా..,

ది.12-07-2023వ తేదీన సుమారు ఉదయం 10-10:30కు నా క్లయింట్ మండపేటకు వేరే పని నిమిత్తం వెళుతూ జిరాక్స్ కాపీలు తీసుకురావచ్చనే ఉద్దేశ్యం కలిగి నా క్లయింట్ సంతకాలు/ వ్రేలిముద్రలు వేసిన పూరించని 05 ప్రామిసరీ నోట్లు మరియు స్టేట్ బ్యాంకు, ద్వారపూడి **S.B. A/C.32811588902** వారి చెక్కు బుక్కు లీవ్ **No. 101839 నుండి 101848** వరకు నా క్లయింట్ సంతకాలు చేసిన 10 చెక్కులు మరియు మిగతా చెక్కు బుక్కు మొత్తము, నా క్లయింట్ బాగ్‌లో పెట్టుకుని తన బైక్ హుక్కుకి తగిలించుకుని తన యింటి వద్ద నుండి బయలుదేరి ఇప్పనపాడు గ్రామంలోగల మండపేట రురల్ పోలీసు స్టేషన్ ఏరియాకు వచ్చేసరికి నా క్లయింట్ బైకుకున్న బాగ్ దారి మధ్యలో పడిపోయినది. అప్పటినుండి ఇప్పటివరకు ఎంత వెదికిననూ దొరికియుండలేదు. ఒకవేళ మీలో ఎవరికైననూ దొరికినయెడల నా క్లయింట్‌కు గాని ఈ క్రింది అడ్వకేట్ ఆఫీస్ నందు గాని ఇవ్వగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
Z.Medapadu, 04-08-2023.

SARAKULA SATYANARAYANA
(S.S.N), Advocate & Notary.
Z.Medapadu. Cell: 94927 79211

ప్రకటన

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం IInd అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 276/2020 in O.S. 265/2020

శ్రీమతి కోట సుబ్బలక్ష్మి **-పిటీషనరు/వాది**
మరియు
శ్రీమతి వెజ్జు నాగలక్ష్మి మరి ఇద్దరు
-రెస్పాండెంటు/ప్రతివాది

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా పై నెంబరు దావా గ్రంథములోని వాది అయిన శ్రీమతి కోట సుబ్బలక్ష్మి, W/o. నాగేశ్వరరావు, హిందూ, స్త్రీ, వయస్సు 43 సం॥లు, చేబ్రోలు, ఉంగుటూరు (మం) అను వారు శ్రీమతి వెజ్జు నాగలక్ష్మి మరి ఇద్దరిపై పార్టీషను దావా దాఖలు చేయగా అందులోని 3వ రెస్పాండెంటు/ 3వ ప్రతివాది అయిన చినమిల్లి దుర్గారాణి, D/o. చినమిల్లి (లేటు) ఆంజనేయులు, అఫీషియల్ కాలనీ, ధవళేశ్వరం, తూర్పుగోదావరి జిల్లా అను వారు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుటకు ప్రయత్నించుచున్నందున వారికి పేపరు పబ్లికేషను ద్వారా సమన్లు అమలు జరిపించుటకు శ్రీ కోర్టు వారు అనుమతించినందున సదరు దావా గ్రంథము **ది. 06-09-2023వ తేదీకి వాయిదా** అయి ఉన్నందున పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియచేసుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున పై నెంబరు I.A. మరియు దావా తీర్మానించబడునని తెలియచేయడమైనది.

//పై కోర్టు వారి ఉత్తర్వులతో//
కొండేపాటి వెంకటేశ్వరరావు
అడ్వకేటు, తాడేపల్లిగూడెం
సెల్: 9848355344

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS AT :: HYDERABAD, TELANGANA

O.S.NO. **542** OF **2019**

Between :
M/s. Aurobindo Pharma Ltd. ... Plaintiff
AND
Mutyala Sai Narayana & Others ... Defendants

To,
1. Mutyala Sai Narayana S/o. M. Rama Rao, R/o. H.No.3-53,Charuvvugattu, Gogannamattam, Ponnamandu Mandal, East Godavari Dist.AP-533248
2. Mutyala Ramarao S/o. K.Narayana Rao R/o. H.No.3-53Charuvvugattu, Gogannamattam, Ponnamandu Mandal, East Godavari Dist.AP-533248
... Defendant No.1& 2

Whereas the plaintiff Company filed the above suit against you for recovery of damages / money. The above suit is posted to **29-08-2023** for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with your defense if any at **10:30** a.m. on the above said date before the Hon'ble Court, failling which the suit will be heard and determined exparte.

(By Order of the Hon'ble Court)

K. Venugopal Reddy
K. Narasimha Reddy
Advocates
4-92/2/A, Ist Floor, Chandanagar, Hyderabad - 500 050